
APTEL/25/A2326

# ప్రజలకి చేరువ

సామాన్యుడి ఆయుధం




ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ ఆదివారం 15-03-2026 సంపుటి : 1 సంచిక : 183 ఎడిటర్ : కుమార్ పేజీలు : 4 వెల రు : 4/-

Ongole | Srikakulam | Vizianagarm | Visakhapatnam | Rajahmundry | Kakinada | Elugu | Vijayawada | Guntur | Kurnool | Kadapa | Chittore | Warangal | Srikakulam | Hyderabad | Mehabubanagar

## నష్టాల్లో స్టాక్ మార్కెట్లు




- స్టాక్ మార్కెట్లో బ్లాక్ ఫ్రైడే.. ఒక్కరోజే రూ. 10 లక్షల కోట్లు ఆవిరి!
- 1470 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్, 488 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ
- అన్ని రంగాల్లో అమ్మకాల ఒత్తిడి, మెటల్ షేర్లు భారీగా పతనం

## పానిక్ బుకింగ్స్ వద్దు

- దేశంలో వంటగ్యాస్ కొరత లేదు
- ప్రజలు ఆందోళన చెందొద్దని కేంద్ర





## కాంగ్రెస్ అన్నీ స్వార్థంతో చేసుకున్న ఒప్పందాలే

- రెండు రోజుల అసోం పర్యటనలో ప్రధాని మోడీ
- రూ.4,570 కోట్లు విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శ్రీకారం
- మూడు కొత్త రైలు సర్వీసులకు జెండా ఊపి ప్రారంభించిన ప్రధాని మోడీ

ఈశాన్య రాష్ట్రాల్లో శాశ్వతంగా శాంతిస్థాపనకు బీజేపీ చర్యలు చేపట్టిందని, కానీ స్వార్థ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ పార్టీ వివిధ ఒప్పందాలు చేసుకుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆరోపించారు. బాంబు పేలుళ్లు, తుపాకీ కాల్పుల మోతలు గతంలో ఈశాన్య రాష్ట్రాల్లో వినిపించేవని, కానీ డబుల్ ఇంజిన్ ప్రభుత్వాలు వచ్చాక ఇక్కడి పరిస్థితి మారిపోయిందని ఆయన తెలిపారు. ఇప్పుడు అసోం రాష్ట్రం శాంతి, అభివృద్ధిలలో కొత్త అధ్యాయాన్ని లిఖిస్తోందన్నారు. అసోంలోని కోక్రఝర్ జిల్లాలో బీజేపీ ఏర్పాటు చేసిన బహిరంగ సభను ఉద్దేశించి గువహటి నుంచి ప్రధాని మోదీ వర్చువల్గా ప్రసంగించారు. కోక్రఝర్లో జరిగే సభకు మోదీ వెళ్లాల్సి ఉండగా, అకస్మాత్తుగా వర్షం కురవడంతో ఆయన ప్రయాణానికి ఆటంకం కలిగింది. స్థానికుల భూములను చొరబాటుదారులకు కట్టబెట్టడం ద్వారా భారత జాతీయ భద్రతను కాంగ్రెస్ పార్టీ ప్రమాదంలోకి నెడుతోందని మోదీ విమర్శించారు.

## 6 నెలల్లో స్థానిక ఎన్నికలు.. సిద్ధంకండి..




ఆంధ్రప్రదేశ్‌లో వచ్చే ఆరు నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే అవకాశం ఉందని భావిస్తూ, మంత్రులు సిద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. అమరావతిలో జరిగిన సమావేశంలో మంత్రులతో సీఎం ఈ విషయంపై చర్చించారు. ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు సమర్థంగా వివరించడంలో మనం కొంత వెనుకబడ్డామని ఆయన పేర్కొన్నారు.

ప్రజల్లో ఎక్కువగా తిరుగుతూ ప్రభుత్వ పనులను వారికి తెలియజేయాలని, క్షేత్రస్థాయి పర్యటనలను మరింత పెంచాలని మంత్రులకు సూచించారు. అలాగే స్థానిక సంస్థల ఎన్నికలకు ముందుగానే ప్రణాళికలు రూపొందించి, శాఖలపై మరింత పట్టు సాధించాలని కూడా ఆదేశించారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించడం ద్వారా ఎన్నికలకు సిద్ధం కావాలని నిన్న జరిగిన కేబినెట్ సమావేశంలో మంత్రులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించినట్లు సమాచారం.



## గిరిజనులు ఇబ్బంది పడుతుంటే తట్టుకోలేకపోయా

గిరిజనుల కష్టాలను చూసి రహదారుల నిర్మాణానికి ముందుకొచ్చామని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. అల్లూరి జిల్లా నందిగరువులో గిరిజనులతో పవన్ కల్యాణ్ మాటామంతీ కార్యక్రమం నిర్వహించారు.

గిరిజనుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వం కనీసం సమస్యలు విన్న పరిస్థితులు కూడా లేవన్నారు ముచ్చటించారు.

## మధ్యాహ్న భోజనం బాగాలేకపోతే కఠిన చర్యలు తప్పవు..



పిల్లలకు బంగారు భవిష్యత్తు ఉన్నందున పాఠశాలల్లో అందించే మధ్యాహ్న భోజనం రుచి, శుచిత, నాణ్యత, పోషక విలువలు తగ్గితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ హెచ్చరించారు.

ఎన్టీఆర్ జిల్లా మైలవరం పట్టణంలోని తారకరామానగర్ మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం బాగాలేదని జరిగిన ఘటనపై విద్యాశాఖ అధికారులతో మంత్రి ఫోన్ ద్వారా సమీక్ష నిర్వహించారు.

## అమెరికాలో ఏ తెలుగువాడికి కష్టం వచ్చినా జయరాం ముందుంటారు

ఏపీ ప్రభుత్వ ఉత్తర అమెరికా ప్రత్యేక ప్రతినిధిగా నియమితులైన కోమటి జయరాం అభినందన సభ ఘనంగా జరిగింది. విజయవాడలోని పోరంకి మురళీ రిసార్ట్‌లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి. రమణతో పాటు పలువురు కూటమి మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరయ్యారు.




## ఆడ్వాణీని కలిసిన వెంకయ్యనాయుడు

మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు శుక్రవారం తన రాజకీయ గురువు, మాజీ ఉపప్రధాని ఎల్కే ఆడ్వాణీని కలిశారు. అటల్ స్మృతిన్యాస్ సొసైటీ అధ్యక్ష హోదాలో ఆ సంస్థ కార్యకలాపాల విస్తృతిపై చర్చించేందుకు దిల్లీ వచ్చిన ఆయన ఆడ్వాణీ నివాసానికి వెళ్లి ఆయనతో మర్యాదపూర్వంగా భేటీ అయ్యారు. "నా ప్రజా జీవితంపై ఆడ్వాణీ ప్రభావం చాలా ఉంది.



## ఆ రెండు 'ఎల్పీజీ' నౌకలు హార్మూజ్ దాటాయి

హార్మూజ్ జలసంధికి ఇరువైపులా వందలాది నౌకలు చిక్కుకుపోగా.. ఈ మార్గంలో భారత నౌకలు వెళ్లేందుకు అనుమతిస్తామని ఇరాన్ పేర్కొన్న విషయం తెలిసిందే. ఈక్రమంలో రెండు భారత జెండాలు ఉన్న ఎల్పీజీ నౌకలు శనివారం ఉదయం సురక్షితంగా హార్మూజ్ జలసంధిని దాటాయని భారత ప్రభుత్వం వెల్లడించింది.



# బాలికల ఆరోగ్య రక్షణకు ప్రభుత్వ ముందడుగు అభినందనీయం: టిడిపి నాయకులు

చంద్రశేఖరపురం, ప్రజలకు చేరువ

బాలికల ఆరోగ్యరక్షణకు గర్భాశయ క్యాన్సర్ నివారణకు హెచ్పివి టీకాలను ఎన్డీఏ కూటమి నేతృత్వంలోని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందు జాగ్రత్త చర్యగా ప్రవేశపెట్టడం అభినందనీయమని మండల టిడిపి అధ్యక్షులు బొబ్బూరి రమేష్, మాజీ మండల టిడిపి ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, ఉప సర్పంచ్ పాములపాటి నరసయ్య అన్నారు మండల కేంద్రంలోని సి.ఎస్.పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 14 సంవత్సరాల బాలికలకు గర్భాశయ క్యాన్సర్ నివారణ కోసం శనివారం హెచ్పీవీ టీకాలు వేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మురళి సమక్షంలో వైద్య సిబ్బంది ఈ టీకా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు, కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండల టిడిపి అధ్యక్షులు బొబ్బూరి రమేష్, మండల మాజీ టిడిపి ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, ఉప సర్పంచ్ పాములపాటి నరసయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు





మాట్లాడుతూ ముఖ్యంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం గర్భాశయ క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధిని ముందుగానే నివారించేందుకు 14 సంవత్సరాల లోపు బాలికలకు హెచ్పీవీ టీకాలు వేయించడం ఎంతో ప్రాముఖ్యత కలిగిన నిర్ణయమని పేర్కొన్నారు. ఇటీవలి కాలంలో మహిళల్లో గర్భాశయ క్యాన్సర్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం మహిళల ఆరోగ్య రక్షణకు దోహదపడుతుందని అన్నారు అనంతరం వైద్యాధికారి డాక్టర్ మురళి మాట్లాడుతూ మండల పరిధిలో 14 సంవత్సరాల వయస్సు గల బాలికలు సుమారు 180 మంది ఉన్నారని తెలిపారు అందులో భాగంగా శనివారం మొదటి దశలో 12 మంది బాలికలకు హెచ్ పి వి టీకాలు వేసామని అన్నారు ప్రతి వారంలో ఒకరోజు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ మండలంలోని బాలికలందరికి టీకాలు అందేలా చర్యలు తీసుకుంటామని, 14 సంవత్సరాల వయసు గల బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమానికి సహకరించాలని సూచించారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, టిడిపి జనసేన బిజెపి నాయకులు పాల్గొన్నారు

# దుగ్గిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి అకస్మిక మరణం బాధాకరం ఎమ్మెల్యే ఉగ్ర


చంద్రశేఖరపురం, ప్రజలకు చేరువ



మండలంలోని ఉప్పలపాడు గ్రామానికి చెందిన దుగ్గిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి అకస్మిక మరణం బాధాకరమని కనిగిరి శాసనసభ్యులు, ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. ఇటీవల ఆయన మృతిచెందిన విషయం తెలిసి శనివారం ఉప్పలపాడు గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే కుటుంబ సభ్యులను పరామర్శించి మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు బొబ్బూరి రమేష్, సింగిల్ విండో అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కోవిలంపాడు లో సియంరిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ





**- పాల్గొన్న టిడిపి నాయకులు**

చంద్రశేఖరపురం, ప్రజలకు చేరువ

మండలంలోని కోవిలంపాడు గ్రామంలో ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు కోవిలంపాడు గ్రామ టిడిపి అధ్యక్షులు అమడసాని బాలకేశవరెడ్డి సమక్షంలో టిడిపి నాయకులతో కలిసి మండల టిడిపి అధ్యక్షులు బొబ్బూరి రమేష్, మాజీ మండల టిడిపి ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, టిడిపి సీనియర్ నాయకులు నాగిశెట్టి చిన్న మాలకొండయ్య శనివారం లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి సీఎం రిలీఫ్ ఫండ్ (సీఎంఆర్ఎఫ్) చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా కోవిలంపాడు గ్రామానికి చెందిన భూమిరెడ్డి సూర్యనారాయణ మరియు పోలవరపు రవి లకు సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ వైద్య చికిత్స కోసం ప్రభుత్వం అందించిన ఈ సహాయం వారి కుటుంబానికి ఎంతో ఉపయుక్తంగా నిలుస్తుందని అన్నారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేదల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని పార్టీలకతీతంగా సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అవసరమైన వారికి ఆర్థిక సహాయం అందిస్తూ, ప్రజలకు కష్ట సమయంలో ప్రభుత్వం అండగా నిలవడం గొప్ప విషయమని అన్నారు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రజల సమస్యలను గుర్తించి అవసరమైన సహాయాన్ని అందించడంలో ఎల్లప్పుడూ ముందుండి పనిచేస్తున్నారని కొనియాడారు. ప్రజలకు అవసరమైన సంక్షేమ పథకాలు చేరేలా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంచిని తెలిపారు. పేద కుటుంబాలకు వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక భరోసా కల్పించడం టిడిపి తోనే సాధ్యమని కొనియాడారు ఈ కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షులు డి మోహన్ రెడ్డి, నారాయణస్వామి దేవస్థానం మాజీ సభ్యులు పాలపర్తి నారాయణరావు, మాజీ గ్రామ టిడిపి అధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్, పోకల మాల్యాద్రి, సంధలూరి బాలకాశయ్య తదితరులు పాల్గొన్నారు

# శీలంవారిపల్లి లో 21 న రాష్ట్రస్థాయి ఆర్సిసి క్రికెట్ టోర్నమెంట్

చంద్రశేఖరపురం, ప్రజలకు చేరువ




మార్కాపురం జిల్లా, చంద్రశేఖరపురం మండలం శీలంవారిపల్లి గ్రామంలో శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని రాష్ట్రస్థాయి 23వ ఆర్సీసీ క్రికెట్ టోర్నమెంట్ ను ఈ నెల 21న కనిగిరి మాజీ శాసనసభ్యులు కదిరి బాబురావు ప్రారంభించనున్నట్లు ఆర్సీసీ క్రికెట్ కమిటీ సభ్యులు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ గ్రామస్తుల సహకారంతో ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ క్రికెట్ పోటీలు యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు దోహదపడుతుందన్నారు మొదటి బహుమతిగా కదిరి ప్రకాశరావు అండ్ బ్రదర్స్ తరపున రూ. 75,116 నగదు మరియు షీల్డ్, ద్వితీయ బహుమతిగా మాజీ ఎంపీటీసీ మునగల వెంకట నారాయణరెడ్డి మరియు మునగల ప్రవీణ్ కుమార్ రెడ్డి తరపున రూ.45,116 నగదు మరియు షీల్డ్, తృతీయ బహుమతిగా కదిరి రత్నం కుమారుడు శివ తరపున రూ.25,116 నగదు మరియు షీల్డ్, చతుర్థ బహుమతిగా రావూరి నారయ్య జ్ఞాపకార్థం కుమారులు వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు తరపున రూ.15,116 నగదు మరియు షీల్డ్ అందజేయనున్నట్లు తెలిపారు.టోర్నమెంట్ కు మ్యాన్ ఆఫ్ ది సిరీస్ షేక్ ఖాజావలి (బొంబాయి జ్యువెలర్స్) రూ.4,116 నగదు మరియు షీల్డ్ ప్రకటించగా, ప్రతి మ్యాచ్ కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ బహుమతిని కదిరి వెంకటనరసయ్య లక్ష్మమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇరగని చలపతి అందజేయనున్నారు. అలాగే బెస్ట్ బ్యాట్స్మన్, బెస్ట్ బౌలర్ బహునుతులను మూరం నారాయణరెడ్డి ప్రకటించారు. టోర్నమెంట్ నిర్వాహణలో భాగంగా గ్రౌండ్ శు భ్రపరిచే బాధ్యతను సర్పంచ్ బుజ్జి, టెంట్ మైకు సెట్టింగ్ దాత కొట్టే శ్రీనివాసులు (మేస్త్రి), క్రీడాకారులకు భోజన వసతి కల్పించిన దాతలు పిడుగు రామాంజయ్య జ్ఞాపకార్థం మనుమడు పోతంశెట్టి రాకేష్, లింగం కొండయ్య జ్ఞాపకార్థం కుమారులు దినేష్, మహేష్ అందిస్తున్నారు మినరల్ వాటర్ ను శంకరశెట్టి ఆదినారాయణ అండ్ బ్రదర్స్, ఉచిత మజ్జిగ పంపిణీ రావూరి రత్నం జ్ఞాపకార్థం కుమారులు కిరణ్, రాజేష్ చేపడుతున్నారు కరపత్రాలను ప్రచురించిన దాత షేక్ నాయబ్ రసూల్ అందజేశారు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణకు సహకరించిన దాతలకు మరియు యూత్ ఫోర్సు కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు టోర్నమెంట్లో పాల్గొనదలచిన జట్టు వెయ్యి రూపాయలు ఎంట్రీ ఫీజు చివరి తేదీ 20 లోపు నమోదు చేసుకోవాలని సూచించారు పూర్తి వివరాలకు ముడియాల గోపి (943355202) షేక్ సత్తార్ (7013898748) ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని కోరారు

# తల్లి శిశు ఆరోగ్య సంరక్షణలో రాష్టానికే ఆదర్శం కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రి





**- కనిగిరి ఎం ఎన్ సి ను సందర్శించిన పొన్నూరు జనజ వైద్య బృందం**
**- కంగారు మదర్ కేర్ సేవలకు దేశవ్యాప్త గుర్తింపు**

కనిగిరి : ప్రజలకి చేరువ

తల్లి శిశు ఆరోగ్య సంరక్షణ అందించడంలో కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రి రాష్ట్రానికే దిక్సూచిగా మారుతోంది. ఇక్కడ అందుతున్న అత్యాధునిక వైద్య సేవలు, ప్రత్యేకించి మాతా శిశు సంరక్షణ యూనిట్ పనితీరును అధ్యయనం చేసేందుకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి వైద్య బృందాలు తరలివస్తున్నాయి. ఇందులో భాగంగా, శనివారం గుంటూరు జిల్లా పొన్నూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్కు చెందిన మెడికల్ ఆఫీసర్, జనరల్ ఫిజిషియన్ మరియు పిల్లల వైద్య నిపుణుల (పెడియాట్రిషన్)తో కూడిన ఉన్నత స్థాయి వైద్య బృందం కనిగిరి ఆసుపత్రిని సందర్శించింది. పొన్నూరు వైద్య బృందం కనిగిరి ఆసుపత్రిలోని విభాగంలో ఉన్న మౌలిక వసతులు, అధునాతన వైద్య పరికరాలు మరియు రోగులకు అందిస్తున్న సేవా విధానాలను క్షుణ్ణంగా పరిశీలించారు. తక్కువ బరువుతో పుట్టిన శిశువులకు, తల్లులకు ఇక్కడ అందిస్తున్న ప్రత్యేక చికిత్సలు మరియు సంరక్షణ పట్ల వారు సంతృప్తి వ్యక్తం చేశారు. తమ ఆసుపత్రిలో కూడా ఇదే తరహాలో మాతా శిశు సంరక్షణ యూనిట్ను బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై స్థానిక వైద్యులతో సుదీర్ఘంగా చర్చించారు.

**రాష్ట్రంలోనే తొలి 'కంగారు మదర్ కేర్' కేంద్రం:**

స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ప్రత్యేక చొరవ, అప్పటి జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ప్రోత్సాహంతో కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా 'కంగారు మదర్ కేర్' కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కేంద్రం ద్వారా అందుతున్న ఫలితాలు అద్భుతంగా ఉండటంతో, దీనిని 'కనిగిరి మోడల్'గా గుర్తిస్తున్నారు. కనిగిరి ఆసుపత్రిలో విజయవంతంగా నడుస్తున్న ఖవీజ మోడల్ను రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అమలు చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మరియు స్పీకర్ రఘురామకృష్ణంరాజు గతంలో అసెంబ్లీలో సూచించారు. ఈ నేపథ్యంలోనే, కనిగిరి ఆసుపత్రి పనితీరును పరిశీలించేందుకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి వైద్య బృందాలు సందర్శనకు వస్తున్నాయి. తమ ఆసుపత్రి రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందడం పట్ల కనిగిరి వైద్య సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఈదర వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న... బుర్రా మధుసూదన్ యాదవ్



కందుకూరు : ప్రజలకి చేరువ

కందుకూరు పట్టణంలో ఎస్ వి ఎస్ కల్యాణమండపంలో శనివారం కందుకూరు రూరల్ వైయస్ఆర్ సీపీ మండల పార్టీ అధ్యక్షులు ఈదర వెంకట రమేష్ అండ్ మానస కుమారుడు జ్యోతి ప్రకాష్ అండ్ దీపికల వివాహ కార్యక్రమంకి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం వైయస్ఆర్ సీపీ ఇంచార్జ్ బుర్రా మధుసూదన్ యాదవ్ ఆయన వెంట కందుకూరు నియోజకవర్గం వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్ష మెటీరియల్ పంపిణీ.....

- ప్రధానోపాధ్యాయులు బండి సుబ్బారావు



**ఉలవపాడు : ప్రజలకి చేరువ**

ఉలవపాడు మండలం భీమవరం జడ్పీహెచ్ఎస్ లో శనివారం నాడు ఎస్ ఎస్ సి విద్యార్థులకు పరీక్ష మెటీరియల్ అందించిన ప్రధానోపాధ్యాయులు బండి సుబ్బారావు పాఠశాలలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో 16వ తేదీ నుండి జరగబోయే పదవ తరగతి పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థులకు బండి సుబ్బారావు పరీక్షకు కావలసిన ప్లాంక్ ,పెన్, పెన్సిల్ ,ఎరేజర్ తో సహా కంప్లీట్ ఎగ్జామ్ మెటీరియల్ ను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పరీక్షలను విజయవంతంగా రాసి 100 శాతం ఫలితాలతో పాటు అత్యధిక మార్కులు సాధించి పాఠశాలకు మీ తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవాలనివిద్యార్థులను ఆశీర్వదించారు.కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు విద్యార్థులు క్రమశిక్షణతో పరీక్షలను రాసి మంచి మార్కులతో పాటు మంచి భవిష్యత్తును పొందాలని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివ రావు , దార్ల అంకయ్య, శ్రీధర్ ,మస్తాన్ వలి ,చిట్టిబాబు, హేమలత మేడం సుబ్బారావు, మరియు సిబ్బంది, బుజ్జయ్య పాల్గొనగా కార్యక్రమం మొత్తాన్ని మేడికొండ భాస్కర్ పర్యవేక్షించారు.

# మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి చెంత భక్తుల రద్దీ:

- శనివారం ఆదాయం రూ. 7.50 లక్షలు

**వలేటివారిపాలెం : ప్రజలకి చేరువ**





మండలంలోని అయ్యవారిపల్లి పంచాయతీ పరిధిలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం శనివారం భక్తులతో పోటెత్తింది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల రద్దీ నేపథ్యంలో వివిధ సేవల ద్వారా దేవస్థానానికి ఈ ఒక్కరోజే రూ. 7,50,916 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఉప కమిషనర్ మరియు కార్యనిర్వాహణాధికారి ఎస్. చంద్రశేఖర్ వెల్లడించారు.ఆదాయ వివరాలను పరిశీలిస్తే, ప్రత్యేక దర్శనాల ద్వారా అత్యధికంగా రూ. 2,90,300, లడ్డూ ప్రసాదాల విక్రయం ద్వారా రూ. 2,08,650, మరియు అన్న ప్రసాదం విరాళాల రూపంలో రూ. 1,41,161 లభించాయి. అలాగే రూముల అద్దెల ద్వారా రూ. 31,440, తలనీలాల ద్వారా రూ. 29,500, కుంకుమార్చన ద్వారా రూ. 21,520 ఆదాయం వచ్చింది. వీటితో పాటు అష్టోత్తరం ద్వారా రూ. 8,750, కవర్ల విక్రయం ద్వారా రూ. 8,935, వివాహాల ద్వారా రూ. 8,000, వాహన పూజల ద్వారా రూ. 2,260 మరియు స్థల పురాణం పుస్తకాల ద్వారా రూ. 400 కలిపి మొత్తం రూ. 7,50,916 ఆదాయం చేకూరిందని ఈఓ వివరించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు పర్యవేక్షించారు.

# గ్యాస్ ఏజెన్సీల తనిఖీ – వినియోగదారులు ఆందోళన చెందవద్దు

**కందుకూరు : ప్రజలకి చేరువ**



ప్రకాశం జిల్లా కలెక్టర్ మరియు జిల్లా పౌరసరఫరాల శాఖాధికారి ఆదేశాల మేరకు, కందుకూరు మండలంలోని వరసిద్ధి వినాయక ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ మరియు సుచిత భారత్ గ్యాస్ ఏజెన్సీలను ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహసీల్దార్ విజయభాస్కర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.?ఈ తనిఖీల్లో భాగంగా గోడౌన్లలో నిల్వ ఉన్న గృహ మరియు వాణిజ్య గ్యాస్ సిలిండర్ల నిల్వలను, బుకింగ్ రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ మాట్లాడుతూ, గ్యాస్ సిలిండర్లను బ్లాక్ మార్కెట్‌కు తరలించకుండా, కేవలం బుకింగ్ ప్రాధాన్యత క్రమంలోనే ప్రజలకు సరఫరా చేయాలని ఏజెన్సీ యాజమాన్యాలను ఆదేశించారు. ఎవరైనా అక్రమాలకు పాల్పడినా లేదా నిర్ణీత ధర కంటే అధిక ధరలకు విక్రయించినా, 1955 నాటి నిత్యవసర సరుకుల చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.?నిల్వల వివరాలు మరియు ప్రస్తుతం ఏజెన్సీలలో 136 సిలిండర్లు నిల్వ ఉండగా, 50 సిలిండర్లను డిఫెక్టివ్‌గా గుర్తించారు. ప్రస్తుతం 255 బుకింగ్‌లు పెండింగ్‌లో ఉన్నాయని, అయితే రేపు 360 సిలిండర్లతో కూడిన లోడ్ లారీ రాబోతుందని ఆయన స్పష్టం చేశారు. కావున మండల ప్రజలు గ్యాస్ కొరతపై ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఎల్పీజీ సరఫరా యధావిధిగా కొనసాగుతుందని భరోసా ఇచ్చారు. ప్రతిరోజూ స్టాక్ వివరాలను పర్యవేక్షిస్తామని అధికారులకు సూచించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అఫ్రిన్, వీఆర్వో మల్లీశ్వరి మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు

# కార్డెన్ సెర్చ్ నిర్వహించిన పోలీసులు

సరైన పత్రాలు లేని 25 వాహనాలను అదుపులో తీసుకున్న పోలీసులు





**బెస్తవారిపేట : ప్రజలకి చేరువ**

ప్రజలకు చేరువగా ఉంటూ శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా బెస్తవారిపేట మండల కేంద్రంలోని బీసీ కాలనీలో పోలీసులు భారీ స్థాయిలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. శనివారం తెల్లవారుజాము నుంచే పోలీసు యంత్రాంగం కాలనీని చుట్టుముట్టి ప్రతి ఇంటిని, వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసింది. ముఖ్యంగా వాహన తనిఖీలపై దృష్టి సారించిన అధికారులు, సరైన పత్రాలు లేకుండా రహదారులపై తిరుగుతున్న వాహనాలను గుర్తించి కఠిన చర్యలు తీసుకున్నారు. ?ఈ తనిఖీల్లో భాగంగా ఎటువంటి ధ్రువీకరణ పత్రాలు లేని 25 మోటార్ సైకిళ్లతో పాటు ఒక ఆటోను పోలీసులు స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. ఈ సందర్భంగా సీఐ మల్లికార్జున మరియు ఎస్ఐలు రవీంద్ర రెడ్డి, నాంచారయ్య మాట్లాడుతూ.. నేరాల నియంత్రణలో భాగంగానే ఈ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ప్రతి వాహనదారుడు తమ వెంట తప్పనిసరిగా ఆర్సీ, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ వంటి పత్రాలను కలిగి ఉండాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అపరిచిత వ్యక్తులు లేదా అనుమానాస్పద కార్యకలాపాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బడుగులేరు ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి

**కనిగిరి : ప్రజలకి చేరువ**





కనిగిరి మండల పరిధిలోని బడుగులేరు ప్రభుత్వ పాఠశాలను శనివారం ఒంగోలు పార్లమెంటు అధ్యక్షులు మరియు స్థానిక శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలోని ప్రతి తరగతి గదిని స్వయంగా పర్యవేక్షించి, విద్యార్థులతో ముఖాముఖి చర్చించారు. ఉపాధ్యాయులు బోధించే విధానం, విద్యార్థుల విద్యాభ్యాసం సాగుతున్న తీరును అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే, పిల్లలందరూ క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని, తద్వారా తమ భవిష్యత్తును ఉజ్వలంగా తీర్చిదిద్దుకోవాలని ఆకాంక్షించారు.

?అనంతరం పాఠశాలలో అమలవుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం తీరుతెన్నులను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులకు వడ్డిస్తున్న భోజన నాణ్యతను, రుచిని స్వయంగా అడిగి తెలుసుకున్న ఆయన, మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని అందించడంలో ఎటువంటి రాజీ పడకూడదని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. పాఠశాల ప్రాంగణం మరియు వంటశాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

?ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థికి మెరుగైన విద్యతో పాటు కార్పొరేట్ స్థాయి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు గ్రామ ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ మరియు శాసనసభ్యులు

- అధికారులకు దిశానిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్ మరియు శాసనసభ్యులు ముత్తుముల





**రాచర్ల మండలం: ప్రజలకు చేరువ**

రాచర్ల మండలం జె. పుల్లల చెరువు గ్రామంలో ఏప్రిల్ నెల 2, 3, 4, 5 తేదీలలో నిర్వహించనున్న శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి బ్రహ్మోత్సవముల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ రాజబాబు, శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాలకు భారీగా భక్తులు తరలివచ్చే అవకాశమున్నందున వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం, రవాణా, భద్రత వంటి అన్ని సౌకర్యాలను సమగ్రంగా ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ రాజబాబు సూచించారు. భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, అలాగే ఆలయ పరిసరాల్లో శుభ్రత, ట్రాఫిక్ నియంత్రణ, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. శాసనసభ్యులు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పార్కింగ్ స్థలం, బండలాగుడు పందెం, తదితర సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ రాజబాబు తెలిపారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, దేవస్థానం ప్రతినిధులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్, శాసనసభ్యులు





**గిద్దలూరు : ప్రజలకు చేరువ**

పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ రాజాబాబు, గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది హాజరు, ఔషధాల అందుబాటు వంటి అంశాలను వారు సమీక్షించారు. నూతనంగా ఏర్పాటు చేసిన డయాలసిస్ సేవలను, మిషనరీ విధానంను క్షుణ్ణంగా పరిశీలించారు , రక్త పరీక్షలు నిర్వహించే కేంద్రాన్ని అత్యాధునిక టెక్నాలజీ ద్వారా రక్త పరీక్షలు నిర్వహించే పరికరాలను నూతన బిల్డింగు నిర్మాణ పనులు, పూర్తి చేయాలని ప్రజలకు త్వరలోనే అందుబాటులోకి తీసుకురావాలి అని తెలిపారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో ఉన్న రోగులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యులు మరియు సిబ్బందితో మాట్లాడి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచనలు ఇచ్చారు.ఆసుపత్రిలో ఉన్న సమస్యలను వెంటనే గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రిలోనే నాణ్యమైన వైద్యం అందేలా చర్యలు తీసుకుంటామని శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి తెలిపారు. గిద్దలూరు నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా తెలిపారు.

# ప్రజాక్షేత్రంలో జనసేన ప్రభంజనం

**-పవన్ కల్యాణ్ ఆశయాలే మాకు మార్గదర్శకం**
**- ఎమ్మెల్యే పంతం నానాజీ**




ప్రజలకు చేరువ
విలువల రాజకీయాలకు నిలువుటద్దం పవన్ కల్యాణ్ అని, ఆయన మార్గదర్శకత్వంలో కాకినాడ రూరల్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే పంతం నానాజీ ఉద్ఘాటించారు. శనివారం జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కాకినాడ రూరల్‌లో అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపిన అనంతరం నానాజీ మీడియాతో మాట్లాడారు.??గత ప్రభుత్వ వైఫల్యాలపై నానాజీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "ఒక్క ఛాన్స్" అంటూ అధికారంలోకి వచ్చిన వారు రాష్ట్రాన్ని 10 లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టేశారని విమర్శించారు. సాగునీటి రంగం నుంచి పౌర సరఫరాల వరకు అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవస్థలను గాడిలో పెట్టడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ?తన నియోజకవర్గ అభివృద్ధిపై ఎమ్మెల్యే పంతం నానాజీ ప్రతిపక్షాలకు బహిరంగ సవాల్ విసిరారు.స్వల్ప కాలంలోనే సుమారు రూ. 200 కోట్లతో మౌలిక సదుపాయాల కల్పన.దాదాపు రూ. 400 కోట్లతో ప్రజలకు నేరుగా లబ్ధి చేకూర్చడం.నేను చెప్పిన ఈ పనులు జరగలేదని ఎవరైనా నిరూపిస్తే, వచ్చే ఎన్నికల్లో ఓటు అడిగే అర్హతే నాకు ఉండదు. ప్రజల కోసం నిరంతరం శ్రమించడమే మా డీఎన్ఏలో ఉంది," అని నానాజీ స్పష్టం చేశారు.

**కూటమి పాలన భవిష్యత్ లక్ష్యం :-**
రాష్ట్రం మళ్లీ పూర్వవైభవం సంతరించుకోవాలంటే టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి మరో 10 నుండి 15 ఏళ్ల పాటు అధికారంలో ఉండాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన జెండా రెపరెపలాడాలని, ప్రతి గ్రామంలోనూ పార్టీ సభ్యత్వాన్ని భారీగా పెంచాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సర్పంచులుగా, ఎంపీటీసీలుగా జనసైనికులు విజయం సాధించి, గ్రామ స్వరాజ్యం దిశగా అడుగులు వేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, వీర మహిళలు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కు పొట్టి శ్రీరాములు కాంస్య

**- విగ్రహావిష్కరణకు ఆహ్వాన పత్రం అందించిన**
**- ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు**

ప్రజలకు చేరువ
జగ్గంపేట మండలం ఇర్రిపాక ఎమ్మెల్యే స్వగృహంలో పొట్టి శ్రీరాములు 125వ జయంతి ఉత్సవాల ముగింపు సందర్భంగా మార్చి 16వ తేదీన 58 అడుగుల కాంస్య విగ్రహావిష్కరణ అమరావతిలో జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ హాజరవుతున్నారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూకు శనివారం రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఆ శాఖ రాష్ట్ర డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) ఆహ్వాన పత్రం అందించి ఈ కార్యక్రమానికి హాజరవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు 58 రోజుల ఆమరణ నిరాహార దీక్షకు గుర్తుగా ప్రజా రాజధాని అమరావతిలో 6.8 ఎకరాల స్థలంలో 58 అడుగుల అమరజీ పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహావిష్కరణ, స్మృతి వనం, ఆడిటోరియం, మినీ థియేటర్, మ్యూజియం కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. త్యాగం మర్చిపోలేదని, త్యాగాన్ని గుర్తిస్తే చరిత్ర మాట్లాడుతుందని, అమరజీవి పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం, భాష ప్రయుక్త రాష్ట్రాల కోసం ఆయన ప్రాణ త్యాగం భావితరాకు స్ఫూర్తి అని అమరావతి కేవలం ఒక రాజధానిగా కాకుండా సంస్కృతి, త్యాగం, పునర్నిర్మాణ సంకల్పం కలిసిన పవిత్ర భూమి అని నేడు అమరావతి ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆశల ప్రతిరూపం అని రేపటి తరాలకు మార్గదర్శిక వెలుగు అని అలాంటి పవిత్ర భూమిపై



త్యాగానికి ప్రతీక గా నిలిచే మహనీయుడు స్మృతి వనం చిరస్థాయిగా నిలిచిపోతుంది అన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు బాసటగా జనసేన

**- ఎగ్జామ్ కిట్‌లు పంపిణీ చేసిన పితాని వెంకట రాము**

ప్రజలకు చేరువ
పరీక్షల సమయంలో విద్యార్థులకు చిన్నపాటి ప్రోత్సాహం అందించినా అది వారిలో ఎంతో ఆత్మవిశ్వాసాన్ని నింపుతుంది. సరిగ్గా ఇదే ఉద్దేశంతో, జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని కాకినాడ రూరల్‌లో విద్యార్థులకు అండగా నిలిచే ఒక చక్కని కార్యక్రమం జరిగింది. తిమ్మాపురం గ్రామపంచాయతీలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు జనసేన నాయకులు, తూరంగి మాజీ ఎంపీటీసీ పితాని వెంకట రాము శనివారం పరీక్షా సామగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఎగ్జామ్ పాడ్స్, జామెంట్రీ బాక్సులు, పెన్నులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పితాని





వెంకట రాము మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తమ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ఆదేశాల మేరకు, మండలంలోని విద్యార్థులందరూ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని ఆయన ఆకాంక్షించారు. రాబోయే పరీక్షల్లో విద్యార్థులు ఏకాగ్రతతో చదివి, మంచి ర్యాంకులు సాధించడం ద్వారా కాకినాడ రూరల్ ప్రాంతానికి గర్వకారణంగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. పండుగ వాతావరణంలో జరిగిన ఈ పంపిణీ కార్యక్రమం విద్యార్థులలో కొత్త ఉత్సాహాన్ని నింపింది. తమ పరీక్షల వేళ ఇలాంటి సహాయం అందడం పట్ల విద్యార్థులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

# గత వైసీపీ ప్రభుత్వ పాలనలో నిర్లక్ష్యానికి గురైన బోట్ బిల్డింగ్ యార్డ్
## - కూటమి ప్రభుత్వ పాలనలో అందుబాటులోకి బోట్ బిల్డింగ్ యార్డ్

**- శాసనసభ్యులు వనమాడి కొండబాబు**

ప్రజలకు చేరువ
గత వైసీపీ ప్రభుత్వ పాలనలో ఫిషిరీస్ బోట్ బిల్డింగ్ యార్డ్ ను నిర్లక్ష్యానికి గురి చేశారని, నేడు కూటమి ప్రభుత్వం బోటు బిల్డింగ్ యార్డ్ ను మత్స్యకారులకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. ఏటిమోగ ఫిసిరీస్ కార్యాలయం బోటు బిల్డింగ్ యార్డ్ నందు జరుగుతున్న బోట్ బిల్డింగ్ నిర్మాణ పనులను పరిశీలించి నిర్మాణం పూర్తి చేసుకున్న బోటును శాసనసభ్యులు వనమాడి కొండబాబు చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా



కొండబాబు మాట్లాడుతూ గత తెలుగుదేశ ప్రభుత్వ హయాంలో బోట్ బిల్డింగ్ యార్డ్ అభివృద్ధికి స్మార్ట్ సిటీ నుండి ఐదు కోట్లు నిధులు మంజూరు చేయించి నిర్మాణం పనులు చేపట్టి పూర్తి దశకు తీసుకురాగా, గత వైసిపి ప్రభుత్వం బోటు బిల్డింగ్ యార్డ్ ను మత్స్యకారులకు అందుబాటులోకి తీసుకురాకుండా నిర్లక్ష్యానికి గురి చేసి బోట్ బిల్డింగ్ యార్డ్ ను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టే ప్రయత్నం చేశారని, కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత బోటు బిల్డింగ్ యార్డ్ ను మత్స్యశాఖ ఆధీనంలోకి తీసుకువచ్చి బోట్ బిల్డింగ్ నిర్మాణ పనులు చేపట్టుకునేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని, దీని వలన నేడు మత్స్యకారులు కాకినాడ బోటు బిల్డింగ్ యార్డ్ నందు బోటు నిర్మాణ పనులు చేపట్టుకోవడం జరుగుతుందని, రాష్ట్రంలో ఫిషింగ్ హార్బర్ ఉన్న ప్రతిచోట బోట్ బిల్డింగ్ యార్డ్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తుందని, దీని వలన బోటు యజమానులకు మత్స్యకారులకు వ్యయ భారం తగ్గుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అధికారులు డిప్యూటీ డైరెక్టర్ కృష్ణారావు, బలసాడి రంగారావు, పంతాడి రాజు, సంఘాని నాగేశ్వరరావు, మల్లాడి రాజు, బాబులు, అరదాడి శివ, ఓలేటి పాండురంగడు, ఆకుల జాన్ వెస్లీ, కోనాడ ప్రకాష్, బలసాడి శ్రీను, ఆదం సతీష్, కామేష్, అర్బన్ భాష, ఎఫ్ డి ఓ గోపి, తదితరులు పాల్గొన్నారు.

# జనసేన వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు భోజన ఏర్పాటు



ప్రజలకు చేరువ
జనసేన పార్టీ 13వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా జిల్లా దిశ కమిటీ సభ్యులు నందమూరి వీర వెంకట వినోద్ ఆధ్వర్యంలో కాకినాడ పార్లమెంట్ సభ్యుడు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ సూచనలతో ఎస్ అచ్చుతాపురం శివారు జనచైతన్య వంతెన వద్ద ఉన్న ప్రజా విద్యాలయం లో చిన్నారులకు భోజన వసతిని కల్పించారు. శనివారం ఈ భోజన కార్యక్రమాన్ని వినోద్ ప్రారంభించి పాఠశాలకు సౌకర్యాలు ఏర్పాటుకు తమ వంతు సహాయం అందిస్తానని చెప్పారు. ప్రభుత్వ పరంగా ఇబ్బందులు ఉంటే వాటిని ప్రజాప్రతినిదుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని విద్యాలయ సిబ్బందికి చెప్పారు. పేద చిన్నారులకు ఉచిత విద్య అందడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం పిల్లలకు భోజనం, చాక్లెట్, బిస్కెట్లు, పండ్లను వినోద్ అందించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వాసిరెడ్డి సతీష్, అడబాల రాజేంద్రప్రసాద్, సౌజన్య, పబ్బినీడి శీను, బుల్లెట్ భగవాన్, దేవు మహేష్, ప్రధానోపాధ్యాయిని ఏ సత్య భవాని, పాఠశాల కరస్పాండెంట్ . రామకృష్ణ, సీనియర్ ఉపాధ్యాయుని సిహెచ్ సూర్యకుమారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు 'రంజాన్ తోఫా'
## : గాండ్ల నాగేంద్రుడు దంపతుల ఉదారత




ప్రజలకు చేరువ
పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం స్థానిక యూటీఎఫ్ (యుటిఎఫ్) కార్యాలయం నందు యంగ్ స్టార్స్ హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విశ్రాంత ఉపాధ్యాయులు గాండ్ల నాగేంద్రుడు మరియు వారి సతీమణి లక్ష్మీ సామ్రాజ్యం సహకారం తో 25 ముస్లిం మైనారిటీ కుటుంబాలకు నిత్యవసర సరుకులు మరియు తాజా కూరగాయలను పంపిణీ చేశారు. దాతలు నాగేంద్రుడు మాస్టర్ దంపతులు మాట్లాడుతూ.. పండుగ పూట నిరుపేద కుటుంబాలు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో, చిన్న సహాయం అందించడం తమకు ఎంతో సంతృప్తిని ఇస్తుందని తెలిపారు. పంపిణీ చేసిన కిట్లలో బియ్యం, వంట నూనె, పప్పు దినుసులతో పాటు వంటకు కావాల్సిన అన్ని రకాల కూరగాయలను అందజేశారు. ఫౌండేషన్ అధ్యక్షులు పమిడిపల్లి అనిల్ రాజ్ మాట్లాడుతూ.. సమాజం పట్ల బాధ్యత కలిగిన నాగేంద్రుడు మాస్టర్ వంటి దాతల సహకారం వల్లే తమ ఫౌండేషన్ నిరంతరం ఇలాంటి సేవా కార్యక్రమాలను దిగ్విజయంగా నిర్వహిస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమానంతరం దాతలను ఫౌండేషన్ సభ్యులు మరియు లబ్ధిదారులు దృశ్యాలువతో సన్మానించి, కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమానికి ఫౌండేషన్ ఉపాధ్యక్షులు గుమ్మడి మనోహర్, జాయింట్ సెక్రెటరీ పెనుమాల వెంకటరావు, ట్రెజరర్ కే సునీల్, ఉపాధ్యాయులు రామారావు, యుటిఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

# కోమటి జయరాం ఆత్మీయ సత్కారంలో పాల్గొన్న ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు



ప్రజలకు చేరువ
ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం వెల్వడం గ్రామం అయినా ప్రవాస భారతీయులు కోమటి జయరాం ఆత్మీయ సత్కారంలో మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పాల్గొన్నారు. ఉత్తర అమెరికా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతినిధి పదవిలో నియమితులైన కోమటి జయరాం ఆత్మీయ సత్కారం కార్యక్రమం మురళి రిసార్ట్స్, పోరంకి, విజయవాడలో శనివారం జరిగింది. ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఆత్మీయ సత్కార కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు కోమటి జయరాం కి శుభాకాంక్షలు తెలిపారు.అమెరికాలో తెలుగుదేశం పతాకాన్ని సగౌరవంగా, సగర్వంగా ఎగురవేసి తెలుగుజాతి ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేయడానికి దశాబ్దాలుగా కృషి చేస్తున్న తెలుగు వెలుగుల మేటి కోమటి జయరామ్ అని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా ఉత్తర అమెరికాలో తెలుగు వారి సంక్షేమానికి మరింత పాటుపడగలరని ఆకాంక్షించారు.